రెండు బంగారు కుటుంబాలు దత్తత

రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర – కొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4కు (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్) సామజిక పథకానికి స్పందించి, కొత్తూరు మండలం, పొన్నుటూరుకు చెందిన రెండు బంగారు కుటుంబాలను, పాతపట్నం నకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు దత్తత తీసుకున్నారు. పొన్నుటూరుకు చెందిన దివంగత పతివాడ లక్ష్మీనారాయణ కాంతమ్మల జ్ఞాపకార్థం, నిరుపేద మరియు అనారోగ్యమైన వలుదొర మాధవరావు కుటుంబాన్ని దత్తత తీసుకోవడమైనది. 20 వేలు రూపాయలు తో రామరాజు చారిటబుల్ ట్రస్ట్, ఆదివారం లబ్ధి దారులుతో కిరాణా షాపును ప్రారంభించడం అయినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి, పాతపట్నం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఎద్దు సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ డోల్ల చిన్నారావు, రిటైర్డ్ వి.ఆర్.ఒ. బలగ అప్పారావు నాయుడు, వంబరవెల్లి చంద్రశేఖర రావు, డోల్ల షణ్ముఖరావు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం

పేజి నెం. 11

సోమవారం 22, డిసెంబర్, 2025

పోరాటాలతోనే హక్కుల సాధన

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్

విశాలాంధ్ర – శ్రీకాకుళం టౌన్ : పోరాటాల ద్వారానే హక్కులు రక్షించబడతాయని ఏఐటి యుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఏఐటియుసి జిల్లా 15వ మహా సభల సందర్భంగా ఆదివారం స్థానిక డైమండ్ పార్క్ నుండి మున్సిపల్ గ్రౌండ్ వరకు ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లు మార్చడం కార్మిక వర్గానికి అన్యాయమైన చర్యగా పేర్కొన్నారు. మెరుగైన జీతాలు, జీవితాలు ఇవ్వాల్సింది పోయి కష్టాలు తెచ్చి పెడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. పరిస్థితి తులు ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తా మని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ 106 సంవత్సరాలచరిత్ర కలిగిన ఏఐటియుసి దేశం లో అనేక పోరాతాలుతో హక్కులు, చట్టాలు సాధించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మిక లోకం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధనకు మరిన్ని పోరాటాలు అవసరం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ పాత్ర కీలకం అని, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అందరూ వ్యతిరేకించి పోరాటాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ఎర్ర జండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతుంది అన్నారు. కార్మిక లోక పోరాటాలను సిపిఐ సహకారం ఎప్పుడూ ఉంటుంది అన్నారు. ఏఐటీయూసీ నాయకులు టి.తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు చిక్కాల గోవిందరావు, శేషు, టి.ముత్యాల రావు, డి.కిరణ్, వై.సూర్యనారాయణ, బి.అప్పలరాజు, లబ్బరాజు, కె. అప్పలరాజు, పార్థసారథి, వాసుదేవరావు, సునీత, సూర్య కళా, సీతమ్మ, షేక్ భాను, లక్ష్మి, రామచంద్ర, రసూల్, సురేష్ గురుమూర్తి పాల్గొన్నారు.

- ఉత్తమ పరిశ్రమల స్థాపనకు కార్మికులు సహకారం అవసరం:

- ఎమ్మెల్యే గొండు శంకర్:

ఉత్తమ పరిశ్రమలు స్థాపనకు కార్మికుల సహకారం ఎంతో అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఏఐటియుసి మహా సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వలసల జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు యువతకు ఉపాధి కల్పించేందుకు నిరుద్యోగు సమస్యను నిర్మూలించేందుకు పరిశ్రమలు తీసుకురావాలని పరిశ్రమలు వచ్చేందుకు కార్మిక సంఘాలు కూడా సహాయ సహకారాలు అందించా లన్నారు. నిరుద్యోగ సమస్య నివారించేందుకు కృషి చేశామని ఇటీవలే శ్రీకాకుళంలో ఐదు జాబ్ మేళాలు పెట్టి 3600 మందికి ఉపాధి కల్పించామని, త్వరలో 1000 కోట్లతో బీచ్ సాండ్ పరిశ్రమ స్థాపనకు కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి సహకారంతో మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దానికి కార్మిక సహకారం కూడా అవసరమన్నారు. సుదీరె చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కేంద్ర రాష్ట్ర మంత్రుల సహకారంతో యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమ స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నామని, సామాన్యులకు కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. జిల్లా అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర – కవిటి : కవిటి మండలం రాజపురం సబ్స్టేషన్ పరిధిలో గల 11 కెవి భైరిపురం ఫీడరు నందు ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం సబ్జెస్టేషన్ పరిధిలోని నెలవంక, సీమూరు, వడ్డీ పుట్టుగ, బైరెడ్డిల పుట్టుగ, మధ్యపుట్టుగ, కొమ్ముపుట్టుగ గ్రామాలకు మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తు శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామస్తుల 30 ఏళ్ల నాటి కల సాకారం చేయాలి

విశాలాంధ్ర – కవిటి : మారుమూల గ్రామస్తుల 30 ఏళ్ల నాటికల సహకారం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్కు దూగాన పుట్టుగ గ్రామానికి చెందిన కూటమి నాయకులు ఆయన క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టగలో కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి పలాస ఆర్టిసి రీజనల్ మేనేజర్ను ఫోన్ ద్వారా సంప్రదించి జాడిపూడి వయా సహలాలపుట్టగ, దూగానపుట్టుగ, బి.గోనవపుట్టుగ మార్గంలో తక్షణమే బస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.సానుకులంగా స్పందించిన రీజనల్ మేనేజర్ త్వరలో బస్సు సౌకర్యం కల్పి స్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూగాన దివాకర్, పిఎసిఎస్ చైర్మన్ బోగియా రాజ శేఖర్, హేమా చలపతి, సాగర్, సిసింద్రీ, మనోజ్, భాస్కర్, లోకేష్, సురేష్ పాల్గొన్నారు.

0-5 వయసు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర – ఆమదాలవలస : 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని అప్పుడే పోలియో మహ మ్మారిని తరిమికొట్టువచ్చుని ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కళాశాల మైదానంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈరోజు మిగిలిన పిల్లలకు మ్యాపింగ్ ప్రోగ్రాం ద్వారా చెత్త శాతం పూర్తి చేయాలన్నారు. ఈ పోలి యో చుక్కలు చిన్నారులకు రక్షణ కోసం గా ఉంటా యన్నారు. పట్టణంలోని అన్ని కేంద్రాల వద్ద పోలియో చుక్కలు వేస్తున్నారని వీటిని చిన్నపిల్లలు తల్లిదం డ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలి యో అంటే ప్రమాదకర వ్యాధులను నుండి రక్షించేం దుకే పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్లు అంగ న్వాడీలు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆకట్టుకున్న గణిత అవధానం

విశాలాంధ్ర – సోంపేట : నేతృత్వంలో ప్రముఖ గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టారుచే ఆదివారం నిర్వహించిన గణిత అవధానం అందర్నీ ఆకట్టుకుంది. గణిత శాస్త్రంలో గల అసమాన్య విజ్ఞానాన్ని విద్యార్థులకు సులభంగా చేర చేరవేయడంలో అవధాని తిరుపతిరావు కృషిని అందరూ అభినందించారు. క్లిష్టమైన గణిత సమస్యలను సైతం ఏమాత్రం తడబడకుండా పరిష్కరిస్తూ అనంతరం అందుకు సంబంధించిన వివరణను విద్యార్థులకు వివరించి వారిలో ఆలోచన రేకెత్తించారు. ఈ సందర్భంగా అవధాని తిరుపతి రావును హాస్టల్ అధికారి రవికుమార్ దుస్సాలులతో సత్కరించి అభినందించారు.

రెండు పోలియో చుక్కలు... జీవితానికే రక్ష

విశాలాంధ్ర – టెక్కలి : చిన్నారులకు పల్స్ పోలియో రెండు చుక్కలు జీవితానికే రక్ష అని బిజెపి మండల అధ్యక్షుడు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీలో ఉన్న పోలియో కేంద్రలు ను ఆయన మరియు బీజేపీ నేతలుతో కలిసి పరిశీలించారు. చిన్నారులకు ఆయన చేతులు మీదుగా పోలియో చుక్కలను వేయించి మాట్లాడుతూ మాట్లాడుతూ 0ు 5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయించవలసిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులకు పోలియో నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుకూరు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుణ మీనా కుమార్ ల,జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, విట్ట రామ్మోహన్ రావు, పోతూజు నాగేంద్ర, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు కల్తీ జరిగితే ఫోన్ చేయండి

జిల్లా వినియోగదారుల ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్

విశాలాంధ్ర – హిరమండలం : ఆహార పదార్థాలు కల్తీ జరిగినట్లు అనుమానం వస్తే చాలు వినియోగదారులు ఫోన్ నెంబర్ లు 9440379755, 086452410295 లో పిర్యాదు చేయాలని జిల్లా వినియోగదారుల ఆర్గనైజేషన్ సెక్రటరీ అందవరం వెంకటసురేష్ ఆదివారం హిరమండలం లోని ఆయన నివాసం వద్ద వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించి తెలిపారు. ఈసందర్బంగా ఎవి సురేష్ మాట్లాడుతూ కల్తీ నేరం రుజువుఅయితే ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాలచట్టం 2006సెక్షన్ 59 క్రింద 3 సంత్సరాలు వరకు కఠిన కారా గారశిక్ష 5 లక్షలు రూపాయలు వరకు జరిమాన విధిస్తారు. కల్తీ పాలు పాల ఉత్పత్తులు విక్రయ దారులకు చట్ట పరమైన హెచ్చరిక కొంత మంది వ్యాపారస్తులు పాల కొరత ను ఆధారంగా తీసుకొని కొద్దిపాటి పాలలో ప్రమాదకర రసాయనాలు కలిపి ఇవి త్రాగి న వారికి జీర్ణకోససంబందించిన సమస్యలు వస్తాయని సురేష్ పేర్కొన్నారు. అలాగే తేనేలో కూడా కల్తీని నివరించాలని తెలిపారు.

గ్రేస్ చిల్డ్రన్స్ హోంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – హిరమండలం : రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ను ఆదివారం ఉదయం 11 గంటలకు హిర మండలం లోని న్యూ బేరేజ్ సెంటర్ లోని గ్రేస్ చిల్డ్రన్స్ హెూమ్, చర్చ నందు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండలవైసీపీ నాయకులు తో కలసి పిల్లలతో ఘనంగా బర్తడే కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేసి హ్యాపీ బర్తడే టూ యు జగనన్న అని తెలిపి కేక్ ను పండ్లను పిల్లలకు దుప్పట్లు మిఠాయి ని పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మీసాలవెంకట్ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎవి.సురేష్ వైస్ ఎంపీపీ ప్రతి నిధి వంగ పల్ల చిన్నారావు ఎంపీటీసీ బెవర గంగాధర్ సర్పంచ్‌లు డి.సుందరమ్మ వంజరాపు చిరంజీవి ముకళ్ల చిన్నయ్య, ధర్మాన లక్ష్మి దనంజయరావు, శిమ్మ పాపయ్య, పొట్నూరు సింహచలం, మామిడి గంగాధర్ కలమట పాల్గుణరావు, రెడ్డి మూర్తి, టి.తవుడు, అల్లు కృష్ణరావు, టి.మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్‌లో స్పీడ్ బ్రేకర్లు వేయండి

విశాలాంధ్ర – కోటబొమ్మాళి : మండలం కురుడు పంచాయతీ పరిధిలో గల జాతీయ రహదారిలోని పాకి వలస ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వేస్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన తెలుగుదేశం నేతలు చింతల సింహాచలం కోరారు. వారు ఆదివారం మాట్లాడుతూ సారవకోట, పాతపట్నం మండలాల నుండి జాతీయ రహదారికి వచ్చే వాహనాలు బ్రిడ్జి కింద నుండి బయటకు వచ్చే సమయంలో, టెక్కలి వైపు నుండి వచ్చే వాహనాలు ఎవరి వందాలో వారు వస్తుండడం వలన సమీపానికి వచ్చేసరికి అప్రమత్తంగా లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అనేక ప్రమాదాలు తృటిలో తప్పుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్పీడ్ బ్రేకర్లు వేయడం ద్వారా టెక్కలి వైపు నుంచి వచ్చే వాహనాల వేగాన్ని తగ్గించి ప్రమాదాలు నివారించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత ఎన్.హెచ్.ఐ అధికారులు దృష్టి సాదించి ఇక్కడ ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేయాలని వారితో పాటు, సర్వత్ర గ్రామస్తులు కోరుతున్నారు.

ముగిసిన జిల్లా స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలు

విశాలాంధ్ర – సోంపేట : సోంపేటలో స్థానిక ధ్యాన్ చంద్ స్పీడ్ స్కాటర్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షతన సోంపేటలో జిల్లా పోటీలు, రాష్ట్ర పోటీలకు ఎంపికలు ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ లోవరాజు మాట్లాడుతూ క్రీడలు చిన్నారులకు మంచి శరీర దారుఢ్యం పెంచుతుందని అలాగే పోటీతత్వం అలవడుతుంది కనుక అందరు చిన్నారులు స్కేటింగ్ నేర్చు కొని విద్య, ఉగ్యో రంగాల్లో క్రీడా కోట క్రింద స్కేటింగ్ సర్టిఫికేట్‌లు ద్వారా మంచి అవకాశాలు సాధించాలని కోరారు. అనంతరం క్రీడా కారులకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వ హకులు టీ.వెంకట రమణ బాబు, టీ.ప్రణీత్, జిల్ల మరియు రాష్ట్ర అధ్యక్ష కర్యదర్శులు ఏ. షన్ముఖ రావు, బి.చంద్రావతి మరియు క్లబ్ సభ్యులు పాల్గు న్నారు.

జగనన్నపై అభిమాన జల్లు

విశాలాంధ్ర – ఎల్ఎన్‌పేట : వైయస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఎల్ఎన్‌పేట జంక్షన్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, జగనన్న జన్మదిన వేడుకలను మండల స్థాయి కేడర్‌తో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీపి రెడ్డి జ్యోతి లక్ష్మి, జడ్పీటీసి కిలారి త్రినాధులు, మండల అధ్యక్షులు పెనుమజ్జి విష్ణు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు, జిల్లా వైఎస్ ఆర్‌సిపి అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు, ఎంపీటీసిలు, సర్పంచ్‌లు ఎం.దివాకర్, లుకలాపు సుధీర్, ముద్దాడ లక్ష్మణరావు,బలగ గోవిందరావు,రెడ్డి సీతారాం, కెల్ల గణపతిరావు, పెనుమజ్జి రామారావు, రామచంద్రుడు, కోటిపల్లి జగన్నాథం,బుక్క చంద్రరరావు, గెదేల శ్రీనివాసరావు, రావాడ మన్మథరావు, పైల తవిటినాయుడు, పనుకు క్రిష్ణారావు, చిన్నారావు, పెద్ద ఎత్తున మహిళలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర – మందస : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్ జన్మ దిన వేడుకలు ఆదివారం మందసలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపు కున్నారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య జెడ్పిటిసి ఎస్.చంద్రమ్మ మందస మండలం వైసిపి అధ్యక్షులు దల్లి జానకి రావు రెడ్డి పలాస అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు మందస మండలం వైసీపీ నాయకులు చింతాడ గణపతి కర్రీ గోపాలకృష్ణ, బత్తిన లక్ష్మణ్ చెరుకుపల్లి లక్ష్మణరావు సిందిరి జగన్ సేనాపతి కిషోర్ కుమార్ గిన్ని తిరుపతి రెడ్డి గున్న రమణ గౌడు కుర షావుకారి మోహనరావు దువ్వు జగదీష్ కంచి బెహరా బుడకల రవికుమార్ వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత పోటీలు

విశాలాంధ్ర – ఎచ్చెర్ల : మండలం ధర్మవరం గ్రామంలో గరుడ యూత్ ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయం తోత్సవాలోల్లో భాగంగా ఆదివారం మండల స్థాయిలో విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రుప్ప రమేష్ నాయుడు, అనిరితల్లి యువజన సంఘం అధ్యక్షుడు రుప్ప లక్ష్మం నాయుడు, మేము సైతం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు టేకి ఆచారి, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వల్లిఖర్జునరావు, హరిక ృష?, గరుడ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించారు.

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విఠల్

విశాలాంధ్ర – పలాస : తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పలాస మండలం పెద ంచల గ్రామానికి చెందిన పీరికట్ల విఠల్ ను నియమిస్తూ ఆదివారం టిడిపి పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జిల్లా అధ్య క్షులుగా మొదల వలస రమేష్‌ను నియమించగా మరో విడతగా ప్రధాన కార్యదర్శి ఎంపికలో పలాస కు చెందిన పీరికట్ల విఠల్ కు అవకాశం లభించింది. కాపు సామాజిక వర్గానికి చెందిన పీరికట్ల విఠల్‌కు ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల ఆ సామాజిక వర్గ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపికలో అన్ని వర్గాలను అన్ని సామాజిక వర్గాలను సమతుల్యం చేసేందుకు ప్రయత్నంలో భాగంగా కాపు సామాజిక వర్గం చెందిన విఠల్ కు ప్రధాన కార్యదర్శి పదవి వరించినట్టు తెలుస్తుంది.

అపూర్వ ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర – వజ్రపుకొత్తూరు : మండలం పల్లి సారధి గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ఆదివారం డోకులపాడు బీచ్ లో వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా అధ్యక్షులు మాట్లాడుతూ మన కుటుంబం సంఘం పెట్టి సుమారు పది సంవత్సరాలు అవుతుందని పతినెల 20 రూపాయలు చొప్పున ప్రతి మనిషి పొదుపు చేస్తుంటారని ఆ డబ్బులతో ఇటువంటి కార్య క్రమాలు నిర్వహిస్తుంటామని ఆయన అన్నారు. వ ృద్ధాప్య స్థాయిలో ఇలాంటి కలయిక అందరికీ ఎంతో సంతోషం ఇస్తుందని అన్నారు. భోజనం అనంతరం అందరు కలిసి పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఉప్పరపల్లి కృష్ణారావు ఉదయ్ కుమార్ డాక్టర్ ప్రకాష్ వర్మ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు రక్షణ కవచం

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- జిల్లాలో 1.55 లక్షల మంది లక్ష్యం.. మూడు రోజుల పాటు కార్యక్రమం

విశాలాంధ్ర – ఎచ్చెర్ల : పోలియో రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఎచ్చెర్ల మండలం పూడివలస గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1,55,876 మంది చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, తొలిరోజు బూత్‌ల ద్వారా శత శాతం లక్ష్యాన్ని పూర్తి చేయడానికి క ృషి చేస్తారని, ఏదైనా కారణాల వలన వేసుకొని పిల్లలకు సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని వివరించారు. జిల్లాలో మొత్తం 1,252 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రయాణాల్లో ఉన్న వారి కోసం బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 40 ట్రాన్సిట్ బూత్‌లు, మారుమూల ప్రాంతాల కోసం 84 మొబైల్ బ ృందాలను రంగంలోకి దించామని తెలిపారు. హైరిస్క్ ప్రాంతాల్లోని 6,732 మంది పిల్లలపై ప్రత్యేక ద ృష్టి సారించామని, మొత్తం 7,430 మంది సిబ్బంది ఈ బ ృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి జిల్లాను పోలియో రహితంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రాందాసు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్.వి.చలం

విశాలాంధ్ర – పలాస : పాఠశాల స్థాయి నుండి వినియోగదారుల రక్షణ చట్టం పట్ల విద్యార్థులు అవగాహన పెంచు కోవడం తప్పనిసరి అని రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్వీచలం అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలాస మండల సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దువ్వాడ జనార్ధన అధ్యక్షుతన జరిగిన అవగాహన సదస్సు జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి 24 వరకు వినియోగదారులు వారోత్సవాలు నిర్వహించి అవగాహన పెంచాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల చైతన్య పరిచే కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ప్రజలు చట్టంలోని అంశాలను తెలుసుకొని నష్టపోయేటప్పుడు వినియోగదారుల కమిషన్ ని ఆశ్రయించాలన్నారు .డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే అంశంపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఆన్ లైన్ లో లావాదేవిలు చేసేటప్పుడు సైబర్ మోసాలకు గురైనప్పుడు డిజిటల్ అరెస్టులు సంబంధిత అంశాల పట్ల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్‌లు వాట్సాప్, పోర్టల్ వినియోగించుకోవాలన్నారు. దువ్వాడ జనార్ధన మాట్లాడుతూ కల్తీ నకిలీ వస్తువులు గుర్తింపు తెలుసుకోవాలన్నారు. వినియోదారులుగా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తారకేశ్వర్ డా,ఏం అరుణ కుమారి డీజీఆర్.శర్మ కె సీతారామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర – కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గంలో గల కొత్తూరు మండలంలోని కురిగాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వరరావు మాస్టర్ అధ్యక్షతన హైస్కూహెూల్‌లో బ్రెడ్స్ సేవా సంస్థ శ్రీకాకుళం జిల్లాలో బాలలకు అందుబాటులో న్యాయం అందేలా ప్రభుత్వ శాఖలు మరియు బాలలతో పని చేస్తూ వివిధ సంస్థలతో కలిసి బాల్యవివాహాలు నిషేధం పై అనగాహన చేయించడం జరుగుతున్నది. పాతపట్నం నియోజక వర్గం కోర్డినేటర్ జి జగన్నాథం "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డర్న్ ప్రాజెక్ట్ ద్వారా కార్యక్రమంలో హాజరై బాల్ వివాహ - ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహల నిషేధిత చట్టం 2006 పై అవగాహన కల్పిస్తూ బాలికకు 18 అయ్యి ఉండాలి అలాగే బాలుడుకు 21 అయ్యి ఉండాలి. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరికైనా నిర్ధారించిన వయస్సు కంటే తక్కువ వయస్సు ఉంటే బాల్యవివాహంగా పరిగనించ బడుతఉంది 2006 బాల్యవివాహల నిషేధం చట్టాం ప్రాప్తికి నేరస్తుగా ప్రభుత్వం విధించిన శిక్ష మరియు జరిమానా కూడా వేయవచ్చు అని కోర్డినేటర్ జి జగన్నాథం అవగాహన కల్పించడమైనది. హెచ్చి. ఏం.బి ఈశ్వరరావు మాస్టర్ మాట్లాడుతూ బాల్యం చాలా విపువైనది బాలాల హక్కులకు భంగం కలగ కుండా ఉండడం మంచిది. చట్టం తనుపని తాను చేస్తుంది కానుక చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే నీరస్తులుగా శిక్షలు తప్పవు అని మాట్లాడారు అనంతరం ప్రతిజ్ఞ గూర్చి సమావేశంలో హాజరైన బాలలకు వేదిక పై ఉన్న వారితో కలిసి ప్రతీజ్ఞ చేయడం జరిగింది.

1698 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

విశాలాంధ్ర - పలాస : పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పది సచివాలయాలతో పాటు 13 కేంద్రాలు మరియు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు మొత్తం 1698 పిల్లలకు పోలియో చుక్కలు వేయగా 98 శాతం నమోదు అయిందని రెంటికోట పి. హెచ్. సి. డాక్టర్ మౌనిక తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో డ్రాప్స్ వేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో డ్రాప్స్ వేసుకోనీ. పిల్లలు ప్రయాణంలో ఉన్న పిల్లలకు. మరో రెండు రోజులు వారి చేతిపై ఉన్న ఇంకు నమూనా చూసి వేసినది లేనిది నిర్ధారించు కొని అవసరమైతే ప్రతి ఇంటి గడపను ఆరోగ్య సిబ్బంది పరిశీలించి వేస్తారని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదమ్మ పిహెచ్ ఎన్‌లలిత కుమారి, ఫార్మసీ ఆఫీసర్ బోనెల గోపాల్, సూపర్వైజర్ పద్మావతి, లోడగల కామేశ్వరరావు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : ఆదివారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందా రావుటీడీపీ క్యాంప్ కార్యాలయం లో వైసీపీ నుంచి టీడీపీలో భారీగా నాయకులు చేరిపోవడం జరిగింది. పాతపట్నం మండలం పాశి గంగుపేట నుంచి సర్పంచ్ గేదెల వెంకట లక్ష్మి,సీనియర్ అడ్వకేట్ గేదెల సూర్యం, వార్డు సభ్యులు గంగు శారద, నూర్తి తిరుపతిరావు, దూళి జ్యోతి, సవర సరోజినీ, ముఖ్య నాయకులు యాళ్ల బాబు రావు, యాళ్ల జగదీశ్వర రావు, గంగు భాస్కర్ రావు, గంగు లక్ష్మిచెట్టి శ్రీరామ్, గంగు రమణమూర్తి, వైస్ ఎంపీపీ గంగు శోభారాణి గారితో పాటు సుమారుగా 300కుటుంబాలు టీడీపీలో చేరారు.బోరుభద్ర గ్రామం నుంచి సర్పంచ్ సవర శ్రీదేవి, వైస్ సర్పంచ్ అంగూరు హేమలత, వార్డు సభ్యులు చీకటి కోశివరావు, అందవరపు ఆనందరావు, గౌద్ది లక్ష్మీదేవి, నడిమింటి సింహాచలం, సవిరిగాన బాబురావు, ముడిదాని భవాని, ముఖ్య నాయకులు ఇసై రామరావు (మాజీ సర్పంచ్), అంగూరు మాధవరావు (రిటైర్డ్ టీచర్) మరియు సుమారుగా 500 కుటుంబాలు చేరారు.బూరగాం నుంచి సర్పంచ్ బిజలి పొల్లయి, ప్రహ్లాద్ పొల్లయి మరియు కేడర్ నాయకులు, తిడ్డిమి నుంచి ఎంపిటిసి కొప్పల గీత, వైస్ సర్పంచ్ తంప లక్ష్మి, వార్డు సభ్యుడు కొప్పల ప్రకాశరావు,కాగువాడ నుంచి సర్పంచ్ నల్లి జగదీశ్వర రావు, వార్డు సభ్యులు అమర అప్పన్న, తాలాడ పాపన్న, కొమ్మాది బరోడో, పద్మ, బోను సుధ మరియు సుమారుగా 300 కుటుంబాలు టీడీపీలో చేరారు. అలాగే హిరమండలం మండలంనుంచి కొమనాపల్లి గ్రామం నుంచి సర్పంచ్ పల్లి శారద, సర్పంచ్ ప్రతినిధి పల్లి గోవిందరావు, ఉప సర్పంచ్ అంబటి లక్ష్మి, వార్డు సభ్యులు పంగ జగ్గా రావు, మంత్రి కృష్ణారావు, పొట్నూరు చిరంజీవి, ముద్దు పుష్పా, అంబటి శ్రీనివాసరావు, పంగ లక్ష్మణరావు, తొక్క పుష్పా, విద్యా కమిటీ చైర్మన్ సూరపు జ్యోతి, నీటి సంఘ నాయకులు బండి రామరావు, పల్లి వెంకటరావు మరియు సుమారుగా 300 కుటుంబాలు చేరారు. లోకొండ నుంచి సర్పంచ్ వబ్బంగి లక్ష్మి, వార్డు సభ్యులు పెద్దింటి పోలయ్య, బిడ్డికి బుచ్చయ్య మరియు 300 కుటుంబాలు,రుగడ నుంచి మాజీ సర్పంచ్ చెంచల రామక ృష? వార్డు సభ్యులు పంగ రాము, పంగ లక్ష్మినారాయణ, ఎస్సి నాయకుడు కొర్లాయి సంజీవరావు మరియు 300 కుటుంబాలు, చవితి సీది నుంచి మాజీ సర్పంచ్ మిర్యాబిల్లి భగవాన్ దాస్, వార్డు సభ్యులు బూర్ల బుజ్జి, టంకాల తాతారావు, బూర్గె అప్పలనాయుడు, సైలాడ గంగాధర్ మరియు 300 కుటుంబాలు, ఆర్ టి సి ఆర్ అండ్ ఆర్ కాలనీ నుంచి సర్పంచ్ యందవ విజయమ్మ, సర్పంచ్ ప్రతినిధి యందవ ప్రసాదరావు, ఉప సర్పంచ్ పిసిని వెంకటరమణ, వార్డు సభ్యుడు ఉష్టోపు అప్పన్న, నాయకులు సుందరరావు, పుట్ట నవీన్, నెయ్యల దిలీప్ మరియు 150 కుటుంబాలు టీడీపీలో చేరారుఈ సందరర్భేగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివ ృద్ధి, సంక్షేమ పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. మండలటీడీపీ అధ్యక్షులు దారపు ఢిల్లే శ్వర రావు ఎంపీపీ ప్రతి నిది టి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కొల్లి నాగరాజు, అంబావిల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెట్టు శ్రీనివాస్ రావు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కేంద్రంను సందర్శించిన లయన్.డా.ఎం.కె.మిశ్రో

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు పల్స్ పోలియో కేంద్రం ను లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి సక్షం జిల్లా కన్వీనర్ గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రో సందర్శించినారు. ఈ సందర్భంగా డా.మిశ్రో ప్రతి ఒక్క తల్లిదండ్రులు 0-5 సంవత్సరాల తమ పిల్లలను ఈ పోలియో చుక్కలు ను వేయించాలని తెలిపారుఈ కార్యక్రమలో మండల స్థాయి వివిధ నాయకులు ఉమా మహేశ్వర రావు,వెంకట రమణ రవీంద్ర పాణిగ్రాహి,జి.భీమసేన, రామబ్రహ్మం, అంగన్వాడీ టీచర్లు ఆరుద్ర, విజయ లక్ష్మి, సంగీత, ఆశా కార్యకర్త కె.లక్ష్మీ లు పాల్గొన్నారు.

హిరమండలం : మండలంలోని చొర్లంగి, హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిరి ధిలోని 0-5 సంత్సరాలు లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు ను వేశామని చొర్లంగి పిహెచ్‌సి వైద్యా ధికా రులు డా,ఎస్.సంతోష్ కుమార్ డా, కే.అనూష హిర మండలం పిహెచ్‌సి వైద్యాధికారులు డాపి సాయికుమార్ డా.గౌతమిలు తెలిపారు. ఈ సంద ర్భంగా వైద్యా ధికారులు మాట్లాడుతూ పోలియో నిర్మూ లన కు నిండు జీవితం నకు 5 సంత్సరాలు లోపు పిల్లలు కు రెండు పోలియో చుక్కలు ను వేయించాలని అన్నారు. ఇంకా తప్పి పోయి ఉంటే వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి వేస్తారని అన్నారు. ఈ పోలియో చుక్కలు ను జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి రామదాసు పరిశీలన చేసారు వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, ఏ ఎన్ఎంలు పోలియో చుక్కలను పిల్లలకు వేశారు.

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నేడు (సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్‌లో Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే లి1100లి (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూరేళ్లా ఆరోగ్య జీవితానికి బాలలకు రెండు చుక్కలు

విశాలాంధ్ర - కొత్తూరు : జీరో నుండి అయిదేళ్లా బాలబాలికలకు వేసే రెండు చుక్కలు. పల్సో పోలియో మందు వారి కి నిండా నూరేళ్ల జీవితాన్ని ఇస్తుంది, అని మాజీ ఎమ్మెల్యే కలమాట వెంకట రమణ మూర్తి అన్నారు. ఆదివారం పోలియో చుక్కలు కార్య క్రమాన్ని మండలం మాతల గ్రామంలో ప్రారం భించారు. ప్రజల్లో కూడా చైతన్యం వచ్చింది అందుకే దేశంలో దాదాపు శతశాతం బాలబాలికలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం విజయవంతం అవుతుంది అని మాజీ.ఏమ్మెల్యే కలమాట అన్నారు. కొత్తూరులో పల్స్ పోలియో విజయవంతం కొత్తూరు మండలంలో సోమవారం చేపట్టిన పల్స్ పోలియో విజయవంతం అయింది. 2542 మందికి బాలబాలికలకు వేయవలసి ఉండగా 2538 మందికి పోలియో చుక్కలు వేసినట్లు కురిగాం పి.హెచ్సీ వైద్యధికారులు మీడియాకు వివరాలు అందజేశారు.

గ్రామాలలో చిన్నారులకు పోలియో చుక్కలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : చిన్నారులకు అంగవైకల్యం రాకుండా నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో పోలియో రహిత సమాజం నిర్మించడం కోసం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలో నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర, సంతబొమ్మాళి గ్రామాల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ ఆధ్వర్యంలో 1505 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, 1595 చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100% పైగా నమోదైనట్లు డాక్టర్ పరిమళ తెలిపారు. దండుగోపాలపురం పీహెచ్సీ పరిధిలో 885 మంది చిన్నారులకు 868 మంది చిన్నారులకు చుక్కలు వేసి 98% నమోదైనట్లు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ తెలిపారు. బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 1023 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 985 మంది చిన్నారులకు చుక్కలు వేసి 97% పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి నాయుడు తెలిపారు. సంతబొమ్మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 805 చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 790 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 96% నమోదయినట్లు వైద్యాధికారిణి డాక్టర్ నందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ రక్షణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

జిల్లా సంఘచాలక్ రమణమూర్తి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి మందిరం ఆవరణలో " హిందూ సమ్మేళన్" కార్యక్రమం ను సమరసత సేవా మరియు ఆర్. ఎస్.ఎస్ ఆధ్వర్యంలో లక్ష్మీ నర్సుపేట శ్రీ సత్య సాయి బాబా మందిరం ఫౌండర్ ఎం.షణ్ముఖరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు భారత దేశం లోని హిందువులు సమైక్యంగా ఉండి హిందూ ధర్మం రక్షణ సంస్కృతి - సాంప్రదాయాలను కాపాడాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా గోమాత పూజ భారత్ మాతా పూజాదేశం భక్తి గేయాలు పాడే మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త గా శ్రీకాకుళం జిల్లా సంఘ చాలక్ రమణ మూర్తి జిల్లా సభ్యులు వసంత రావు లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ సామాజిక వేత్త గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి సక్షం జిల్లా కన్వీనర్ లయన్.డా.ఎం.కె.మిశ్రో ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకుడు డి.నాగేశ్వర రావు ఉప సర్పంచ్ అశోక్ పాణిగ్రాహి ఎ.ఎం.సి మెంబర్ పిరియా నాగేశ్వరరావు సమరసత సేవా ఫౌండేషన్ ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు ఉమామహేష్ బుద్ధి మహంతి రవి కుమార్ సోమేశ్వర రావు, వెంకట రమణ, తిరుపతి పాణిగ్రాహి మనోజ్ జగదీష్ పాణిగ్రాహి.డి.జగదీష్ వై.రాంప్రసాదు, రవీంద్ర పాణిగ్రాహి, అర్చకులు జగన్నాథ పత్రి వినోద్ పత్రి గ్రామ పెద్దలు నారాయణరావు, ఎల్.గణపతి జితేంద్ర పాణిగ్రాహి, వి.ఫకీర్ సూరిబాబు రామబ్రహ్మం అనిరుద్ధ పాణిగ్రాహి, రంజీత్ పాణిగ్రాహి, ప్రశాంత్ పాణిగ్రాహి, గుప్తా కుమార్ మహంతి, విజయ పాణిగ్రాహి, విజయ మహపాత్రో, నర్సింహ పాణిగ్రాహి, హరేరామ పాణిగ్రాహి, రామప్పడు ,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గోన్నారు.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలి : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మెలియాపుట్టి మండల కేంద్రంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక రాధా గోవిందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవరణ ప్రాంతంలో కేక్ కత్తిరించి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని , అర్హులైన లబ్ధిదారులకు వాలంటరీ వ్యవస్థ ద్వారా పథకాలలో వాళ్లకు భాగస్వామ్యం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు చెందిన ప్రజలు సకాలంలో పనులు జరగక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూనే మరల వ్యవస్థను సక్రమమైన మార్గంలో నడిపించగలిగేది కేవలం జగనన్ననే తెలియజేస్తూనే మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి తోపాటు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పోలాకి జైముని రావు, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, పిఎసిఎస్ పూర్వపు అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, సీనియర్ నాయకులు లింగాల సంజీవరావు, అలికాన మాధవరావు, పల్లి యోగి, బైపోతూ పోతేజేశ్వరరావు, కిరణ్ కుమార్ రెడ్డి, భాస్కర్ దాస్, కన్నబాబు, యోగి, వెంకటరమణ, సవర సుభాష్, పలువురు సర్పంచులు. ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాజపురం, బెలగాం, మాణిక్యపురం, బొరివంక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్య క్రమం విజయవంతంగా నిర్వహించారు. రాజపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1920 పోలియో చుక్కలు లక్ష్యం కాగా 1878 సుమారుగా 97.8 శాతం,బెలగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1886 పోలియో చుక్కలు లక్ష్యం కాగా 1826 సుమారుగా 98 శాతం, మాణిక్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1256 పోలియో చుక్కలు లక్ష్యం కాగా 1211 సుమారుగా 96 శాతం, బొరివంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1139 పోలియో చుక్కలు లక్ష్యం కాగా 1059 సుమారుగా 92 శాతం మంది చిన్నారులు పోలియో చుక్కలు వేయించు కున్నట్లు ఆయా ప్రాథమిక కేంద్రాల వైద్యులు కే.శశిధర్, పి.రాకేష్, శ్రీ వందిత,కే. ధనలక్ష్మి, ఎం.భాస్కరరావు, పి.తేజవెంకటేష్, బ్రహ్మయ్య చిల్పం తెలిపారు. కవిటిలో గల సామాజిక ఆసు పత్రిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో రాజపురం పిఎస్సీ వైద్యులు కె.శశిధర్, కూటమి నాయకులు పొందల కృష్ణారావు, ఎస్వీ రమణ,వజ్జ రంగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బెలగాం పిహెచ్సిలో..

కవిటి మండలం బెలగాం పీహెచ్లో ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ కుమార్ పట్నాయక్, జడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌలో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పి.రాకేష్, శ్రీ వందిత, వైద్య సిబ్బంది రంజిత్, కళావతి, పిడిఓ జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కవిటి మండలం ఆర్.బెలగాంలో సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బింగి.గిరి, తిప్పన రామారావు, టి.రామారావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కవిటి మండలంలో పలు గ్రామాల్లో వల్స్ పోలియో కేంద్రాలను ఎంపీడీవో ఎల్. త్రినాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొప్పిలిలో వరికుప్ప దగ్ధం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెలియాపుట్టి మండల పరిధిలో గల గొప్పిలి గ్రామంలో పిట్ట శంకరరావుకి చెందిన వరిసేను కుప్ప దగ్గరమైంది. దీనికి సంబంధించి బాధితుడు శంకర్రావు తోపాటు గ్రామస్తులు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం శంకరరావుకి సంబంధించి ప్రక్కనున్న పొలంలో ఉన్న గడ్డిని కాల్చడానికి వేరేరైతు గడ్డికి మంటపెట్టడంతో గాలికి అగ్ని ఎగిరి వరికుప్ప వైపు రావడంతో నిప్పు రాజుకుందని, దాంతో రైతులు వెంటనే పలాస అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించిన వెంటనే అగ్నిమాపక వాహనం వచ్చినప్పటికీ పొలాల్లో మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతానికి అగ్ని మాపక వాహనం వెళ్లడానికి వీలు కాకపోవడంతో గ్రామస్తులు నిప్పు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సుమారు అరెకరం వరికుప్ప ఉంటుందని రైతులు చర్చించుకుంటున్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ధ్యానం చేయడంతో మానసిక ప్రశాంతత పొందవచ్చని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ అన్నారు. ఇక్కడి క్యాంపస్లో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రతి రోజూ ధ్యానం చేయాలన్నారు. ధ్యానంతో ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఎఫ్వో డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ రవి, యోగా శిక్షకులు జి.ఈశ్వరరావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో...

ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడైన రవిశంకర్ గురూజీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన సుధారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణమూర్తి నాయుడు, పీడీ రామ్మోహన్ పాల్గొన్నారు.

మోసానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

రూ.45 వేలు స్వాధీనం

విశాలాంధ్ర - పలాస : మోసానికి పాల్పడిన వ్యక్తి ని ఆదివారం అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి 45 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాశీబుగ్గ సీఐ రామకృష్ణ తెలిపారు. గంజాం జిల్లా జగన్నాథ పురం గ్రామానికి చెందిన లోట్ల లచ్చుమయ్య కారు డ్రైవరుగా పని చేస్తున్నాడు. ఇతడికి పలాస కు చెందిన సునీల్ మరియు ఒరిస్సా రాష్ట్రం కు చెందిన మరొక వ్యక్తి ఈ నెల 8వ తేదీన మొగిలిపాడు బ్రిడ్జ్ వద్ద మోసం చేసి పిర్యాది నుండి 10 లక్షల రూపాయలు తీసుకొని అతడికి 50 లక్షల రూపాయలు అని చెప్పి ఒక బుక్స్ తో ఉన్న బ్యాగ్ ని అతడికి అందించి వెళ్లిపోయారు. తరువాత బ్యాగ్ తెరిచి చూసి అతడు మోసపోయి టునట్టు తెలుసుకొని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఐ వై.రామకృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు లో భాగంగా సునీల్ ని ఆదివారం అమరావతి దాబా దగ్గరలో అరెస్ట్ చేసి అతడి వద్ద నుండి 45 వేల రూపాయలు రికవరీ చేసామన్నారు. ఇందులో రెండవ ముద్దాయి కోసం పోలీస్ బృందాలు వెతుకుతున్నాయని తెలిపారు.

పేద బాధితుల పాలిట పెన్నిధి 'వి ఫర్ నీడి' సంస్థ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పేదల అవసరాల్లు తీర్చుతూ బాధితుల పాలిట పెన్నిధిగా గత కొంత కాలంగా పని చేస్తుంది విఫర్ నీడి సంస్థ. అమెరి కాలో నివాసం ఉంటున్న కొంతమంది తెలుగువారితో ఏర్పడిన సంస్థ వి ఫర్ నీడి. ఈ సంస్థకు విజయ వాడకు చెందిన భరత్ అధ్యక్షుడు ఈ సంస్థలో సభ్యుడు, వడ్డివాడ గ్రామానికి చెందిన మెండ వెంకటశివకుమార్ మన ప్రాంతం పై అభిమానంతో రోగులకు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అనకాపల్లిలో జరిగిన ఒక ప్రమాదంలో తన రెండు కాళ్ళు విరిగి, కుటుంబం గడవక ఇబ్బంది పడుతున్న నౌపడ గ్రామానికి చెందిన జీరు చిన్నారావు కుటుంబానికి పదివేల రూపాయలు, చిన్న వయస్సు లోనే పెరాలసిస్ట్రోక్ కు గురై వైద్య ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్న దేవాది మహేశ్వరరావు కుటుంబానికి 8000 రూపాయ ఆర్థిక సహాయం విఫర్ నీడి సంస్థ ఆదివారం చేయడం జరిగింది. విఫర్ నీడి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా మన ప్రాంతంలో చాలామంది రోగులకు,నిరుపేద విద్యార్థులకు, ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని ఆ సంస్థ సభ్యులు అందరికీ మనబడి వెలోర్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మెండ రామినాయుడు మాస్టర్, రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, నాగరాజు, విష్ణు వందన తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఇరువురు చిన్నారులు మృతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురు గా ఉన్న పుష్కరిణి పార్కు చెరువులో జారీ పడి ఇరువురి చిన్నారులు మృతి చెందారు. ఆదివారం సెలవు దినం కావడంతో గణేష్ నగర్ కు చెందిన చిన్నారులు ఆటవిడుపుగా అటువైపు అయ్యప్ప గుడి దరిలో ఉన్న చెరువు వద్దకు వెళ్లినట్లు సహచరులు చెబుతు న్నారు. చెరువు ఒడ్డున దిగడంతో కాలుజారి చెరువు మధ్యకు కొట్టుకుంటూ వెళ్లి మునిగిపోయినట్లు తెలిసింది. ఎస్.ధనుష్(6) ఎస్ ప్రవీణ్(8) బాధప ద్దారు. వారితో వచ్చిన మిగిలిన చిన్నారులు వారి తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేసి అక్కడికి వెళ్లి చూసేసరికి పూర్తిగా నీట మునిగిపోవడంతో వారిని ఒడ్డుకు తీశారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ అధికారి శ్రీనివాసరావు బృందంతో అక్కడికి చేరుకొని వారిని చెరువుల నుంచి వెలికి తీశారు. 108 సహా యంతో ఇరువురికి ప్రథమ చికిత్స చేశారు. అయిన ప్పటికీ అప్పటికే మ ృతి చెందినట్లు నిర్ధారించారు. అక్కడే ఉన్న తల్లిదండ్రులు బంధువులు అక్కడకు చేరుకొని రోధించారు. ఒకే వీధిలో పక్కపక్క ఇళ్లల్లో ఉన్నవారు ఒకేసారి మ ృతి చెందడంతో గణేష్ నగర్ లో రాదనులు నిన్నటి. అప్పటివరకు వరకు ఇంటి వద్ద ఉండి ఆటవిడుపుగా అటువైపుగా వెళ్లి మృత్యు వాత పడడంతో స్థానికులు ఒక్కసారిగా నిర్ఘాంత పోయారు. ఇప్పుడే మా ముందు నుంచి వెళ్లినవారు విగత జీవులుగా మారడంతో స్థానికులు ఆశ్చర్యానికి లోనయ్యారు.

ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్

విశాలాంధ్ర - మందస : ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పి, రోజుకో కొత్త కార్యక్రమాలను విద్యాశాఖలో ప్రవేశ పెడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తోందని ఏపీటీయఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం మందస ఉన్నత పాఠశాలలో జరిగిన ఏపీటీయఫ్ మందస శాఖ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు పై సుదీర ప్రసంగించారు. ఇటీవల కాలంలో ముఖ్యంగా గిరిజన సంక్షేమ పాఠశాలలో రెగ్యులర్ వార్డెన్ పోస్టులు, ఏఎన్ఎం పోస్టులు మంజూరు చేయకుండా అక్కడ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడమే కాక, సంబంధిత శాఖ అధికారులు ఆయా పాఠశాలలో అర్ధరాత్రి తనిఖీలు చేస్తూ ఉపాధ్యాయులను మానసికంగా ఇబ్బంది పెట్టడం, ఇంకా చాలా పాఠశాలల్లో విద్యాశక్తి, 100 రోజుల ప్రణాళిక,75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక గూర్చి ఆన్లైన్ నమోదు మరియు ముస్తాబు వంటి బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులు ని బోధనకు దూరం చేయడం జరుగుతోందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సీపీఎస్ రద్దు మరియు వారి డీఏ బకాయిలు విడుదల, పీఆర్సి అమలుకు చర్యలు, ఐ ఆర్ ప్రకటన, పెండింగ్ డీఏలు విడుదల తదితర అంశాలు గూర్చి మందస మండల శాఖ తీర్మానం చేసి జిల్లా, రాష్ట్ర నాయకత్వం అందించే ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జిల్లా రాష్ట్ర కౌన్సిలర్ బి.సుభాష్‌బాబు, ఉపాధ్యక్షులు జి.గోపీకృష్ణ, జి భీమారావు, బి డిలేశ్వర రావు, జిల్లా కార్యదర్శి ఎస్ చాణక్య, జిల్లా నాయకులు బి లక్ష్మణ మూర్తి మరియు ఏపీటీయఫ్ మందస అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీటీయఫ్ మందస నూతన కార్యవర్గం ఎన్నిక

మందస ఉన్నత పాఠశాల లో జరిగిన ఏ పీ టీ యఫ్ మందస కార్యవర్గ సమావేశంలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపీటీయఫ్ మందస మండల శాఖ అధ్యక్షులుగా బమ్మిడి. బైరాగిలి ప్రధాన కార్యదర్శిగా బత్తిన. రామారావు ఉపాధ్యక్షులులి గా సింహాచలవతి, పీటీజి గైర్వాణి, షేక్ హమీద్, వైకుంత బెహరా, లిమండల కార్యదర్శులుగా ఆర్ లక్ష్మణ రావు, ఎస్ జగదీష్, శ్యామల గౌరీ, డి.మోహనరావు, పీ.తాతారావు, నితదో లిమ్మా, జిల్లా కౌన్సిలర్లు గా కె సుందర రావు, ఎస్ కరుణాకర్, డి వైకుంతరావు, ఎస్ ఢిల్లేశ్వర రావు, బి తిరుపతి రావు, డి చంద్రశేఖర్, ఎస్ కిరణ్ కుమార్, సుశాంత్ కుమార్ రౌలో, బి మురళీ మోహన్, కెజగదీశ్వర రావు, టి.ఉదయశ్రీ, ఎస్ నారాయణరావు, వై సుజాత, ఎస్ ప్రసాదరావు, కెపాపారావు, లిఆడిట్ కమిటీ సభ్యులుగా కె.చిరంజీవి, ఎస్ జగన్నాథ రావు, డి.వెంకట్, ప్రసన్నకుమార్ నందో, టి.ఖగేష్, ఎస్ ఉదయ్, తులేశ్వర కుమార్ లిఅకాడమిక్ కమిటీలి సభ్యులుగా ఎస్ గణేశ్వర రావు,బి పురుషోత్తం, వై.రవి కుమార్, గోపినాథ్ బెహరా, బి శ్రీనివాస రావు, పీ పూర్ణచంద్ర రావు, డి రామా రావు, డి.మన్మథ, వేణుగోపాల్ మరియు ఇతర కార్యవర్గ సభ్య లుగా పీ.సత్యం, ఎం.చిత్రసేను, ఎస్.కోటేశ్వరి, వి.వల్లవి, ఎం.కోదండ పాని, జి.హేమలత, టి.గంగారావు, గిరిధర్, ఎస్ మాధవి, తనూజా, బి.వరప్రసాద రావు, హనీఫా, కె.ధన రాజు తదితరులను ఎన్ను కున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా ఏపీ టియఫ్ జిల్లా నాయకులు బి.సుభాష్ బాబు, ఎస్ చాణక్య వ్యవహరించారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 3
సోమవారం 22,డిసెంబర్ 2025

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ఎమ్మెల్సీ నర్తు రామారావు క్యాంప్ కార్యాలయం కొత్తపుట్టుగలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను ఏర్పాటు చేసి మాజీ ఎంపీపీ నర్తు చామంతి, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైసీపీ యువ నాయకులు నర్తు శివాజీ, వైయస్సార్ కార్యకర్తల నడుమ ఎమ్మెల్సీ నర్తు రామారావు కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వజ్రపుకొత్తూరులోని వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు జగన్ ను కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపీపీ ప్రతినిధి ఉదయకుమార్, దువ్వాడ మధుకేశ్వరర రావు, టి రాజారావు, గురయ్యనాయుడు, దున్న బాలరాజు, అట్టాడ గోపి, కొర్రయి గోపి, కరుణాకర్, మామిడి భాస్కరరావు, ధర్మారావు, గూడ ఈశ్వర్ రావు, విద్యాసాగర్, గున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలం మూలపేట, నౌపడ వైఎస్ఆర్సిపిపార్టీకార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగనన్నపాలనలో రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని సర్పంచ్ పిలక బృందరవికుమార్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని ఆయన, వైకాపా నాయుకులు కొనియాడారు. అనంతరం కేక్ ను కట్ చేసి టపాసులను కాల్చారు. ఈ కార్యక్రమంలో నౌపడ సర్పంచ్ పి బృందాదేవి, పి రవికుమార్ రెడ్డి, జీరు శివ, ఎంపీటీసీలు ఎల్ దమయంతిరాములు, బి. సుధాకర్ ఉపసర్పంచ్ వి. రవి, లింగరాజు, జె. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

లావేరు : లావేరు మండలం వెంకటాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకులుఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంది నాని పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటాపురం సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు వావిల్ల రామారావు, పొదిలాపు దాలినాయుడు, సనపతి అప్పలస్వామి, పిన్నింటి సత్యం, సూర్యారావు, శంభాన కొండలరావు, సణపతి సూర్యారావు, నెల్లి సత్యం నాయుడు, మీసాలా రమణ, నెల్లి అమవస్య, సాంబానా గొల్ల, బొంతు అప్పలనాయుడు, పట్నానా సూర్యారావు, పిట్ట అమావాస్య, అనుబంధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగ కమిటీల సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు, సోషల్ మీడియా సైనికులు, వివిధ వాదాల్లో ఉన్న సభ్యులు అందరూ పాల్గొనడం పాల్గొన్నారు.

కొత్తూరు: మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి వైసీపీ మండలకమిటీ అధ్యక్షులు జీ ఆనంద్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ ఏ మ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమం లోపలువురు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తాం

ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సిగిలిపల్లి మదన్

విశాలాంధ్ర-టెక్కలి: విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సిగిలిపల్లి మదన్ కుమార్ అన్నారు. ఏబీవీపీ ఒంగోలులో నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం తొలిసూరుపల్లి గ్రామం కు చెందిన సిగిలిపల్లి మదన్ కుమార్ ను రెండోసారి ఎంపిక చేసినట్లు రాష్ట్ర నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సిగిలిపల్లి మదన్ కుమార్ మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతోమంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, అలాంటి గొప్ప విద్యాసంస్థలో పనిచేస్తున్నందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈయన గతంలో టెక్కలి మండల కన్వీనర్ గా, శ్రీకాకుళం ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ గా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. మరొకసారి ఇప్పుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. మదన్ కుమార్ ఎంపిక పట్ల ప్రజా ప్రతినిధులు, విద్యార్థి సంఘం నాయకులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

3926 మందికి పల్స్ పోలియో

-వైద్యాధికారిని డాక్టర్ గ్రీష్మ

విశాలాంధ్ర -మెలియాపుట్టి: మండలంలో మెలియాపుట్టి, చాపర, కరజాడ పీహెచ్‌సీల పరిధిలో 3926 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగినట్లు మెలియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రంది సాయి సత్య గ్రీష్మ తెలిపారు. ఆదివారం నాడు గ్రామాలలో నిర్వహించిన పల్స్ పోలియో వేసే కార్యక్రమంలో భాగంగా మెలియాపుట్టి చాపర కరజాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి 4004 లక్ష్యం కాగా మూడు పీహెచ్సీల పరిధిలో గ్రామాలలో 3926 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఇటుకుల బట్టీ వద్ద ఉన్న పిల్లలకు వైద్యాధికారిని నేరుగా వెళ్లి అక్కడే పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అలాగే మండలంలో ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయా గ్రామాలకి చెందిన పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారితో పాటుగా మెడికల్ సిబ్బంది, సచివాలయ, రెవెన్యూ, మండల పరిషత్, అంగన్వాడి, తదితర డిపార్ట్మెంటులతో పాటు గ్రామస్తులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నంబాల

విశాలాంధ్ర-మెలియాపుట్టి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, పరిపాలన సాధ్యమని దేశం మండల పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు అన్నారు. పాతపట్నంలో పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నేతృత్వంలో దేశం పార్టీ అబ్జర్వర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మెలియాపుట్టి మండలం నుండి వైయస్సార్సీపీ పార్టీ నుండి పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలతో ఆదివారం నాడు దేశం పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరేరన్నారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మామ గ్రామాల్లో సైతం అభివృద్ధి చేసుకునే దశగా పార్టీ విధానాలకు ఆకర్షితులై దేశం పార్టీలో వచ్చిన వారిలో మెలియాపుట్టి జడ్పిటిసి సభ్యులు గూడఎండయ్యా, వసుంధర గ్రామ ఉపసర్పంచ్ మురళి ప్రధాన్ రమేష్ బిస్వాల్, మిన్న ప్రధాన్, బాబు నాయక్, సిరియాకండి సర్పంచ్ తాడేల రామరాజుతో పాటు వారి అనుచరులు, బాణాపురం మాజీ సర్పంచ్ నిక్కల బాబురావుతో పాటు వారి అనుచరులు తదితరులు దేశం పార్టీలో చేరారని వెంకటరావు తెలిపారు. ఈ పార్టీలో చేరికల కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు స్థానిక శాసనసభ్యులు గోవిందరావు, కోసమాల బిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, అలాగే దేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారన్నారు.

ఘనంగా ఐతమ్ 23 అలుమ్ని కార్యక్రమం

- హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహణ

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐతం) ఆధ్వర్యంలో ఐతం -23 అలుమ్ని కార్యక్రమం హైదరాబాద్‌లో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐతం కళాశాలలో 2005 నుంచి 2025 వరకు చదివిన గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులతో కూడిన ఐతం లోకల్ చాప్టర్ - హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశానికి వివిధ విభాగాల్లో స్థిరపడిన సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు (అలుమ్నిలు) హాజరై తమ విద్యా, వృత్తి అనుభవాలనుపంచుకోవడంఎంతో ఉత్సాహభరితంగా జరిగిందని పేర్కొన్నారు. ఒకే వేదికపై కలుసుకోవడం ద్వారా కళాశాలతో తమ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విలువైన సూచనలు అందించారని డైరెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, కొత్త టెక్నాలజీలపై అవగాహన, స్టార్టప్ సంస్కృతి ప్రోత్సాహం, ప్లేస్‌మెంట్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అలుమ్నిలు తమ ఉద్యోగ అనుభవాలు, కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని ఎలా అధిగమించారన్న విషయాలను వివరించడంతో పాటు, ఐతం కళాశాలలో పొందిన విద్య తమ జీవితానికి పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల మార్గదర్శకత్వానికి, ఇండస్ట్రీ -ఇన్‌స్టిట్యూట్ అనుసంధానానికితాముపూర్తిస్థాయిలో సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, అలుమ్నిల సహకారం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. డీన్ ప్లేస్‌మెంట్స్ డా. ఎం. సంతోష్ కుమార్ మాట్లాడుతూ,

అలుమ్నిలతో కలసి పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అలుమ్ని కోఆర్డినేటర్ డా. డి. యుగంధర్ అలుమ్ని సంఘ కార్యకలాపాల ప్రాముఖ్యతను వివరించగా, బి. రమేష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అలుమ్నిల మధ్య పరస్పర పరిచయాలు, జ్ఞాపకాల పంచుకోవడం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చలు జరిగాయి. ఇలాంటి అలుమ్ని సమావేశాలు విద్యాసంస్థ అభివ ృద్ధికి కీలకంగా నిలుస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకు లు తెలిపారు.

ఆయుధంతో పట్టుబడిన ఐదుగురు నిందితులు అరెస్టు

- ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి
- నేరాలను అరికట్టే ముందస్తు చర్యలలో భాగంగా నిందితులను పట్టుకోవడం జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరు అభినందనీయమ్ల ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్మ్స్ యాక్ట్ కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు చేసి,వారి వద్ద నుండి ఒక పిస్టల్, ఒక మ్యాగజిన్ శ్రీకాకుళం రూరల్ పోలీసు వారు స్వాధీనం చేసుకున్నట్లు, ఆదివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో, శ్రీకాకుళం మండలం, తండ్యాంవలస గ్రామం, ఆర్.టి.ఓ కార్యాలయం సమీపంలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఒక ఇంటి వద్ద, శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. తమ సిబ్బంది సహాయంతో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి ఒక పిస్టల్, ఒక మ్యాగజిన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసు విచారణలో, నిందితులు పంచిరెడ్డి కైలాష్ గతంలో మరణించిన ఎచ్చెర్ల మండలం సత్తరు గోపి అను వారు నేరాలు చేయాలనే ఉద్దేశంతో, సదరు పిస్టల్‌ను ఒడిశా రాష్ట్రం, బరంపూర్ లో నివసిస్తున్న సంతోష్ అనే వ్యక్తి వద్ద నుండి 3 రౌండ్లతో సహా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం, పంచిరెడ్డి కైలాష్, అలబన మణి, కలగ ఉమా మహేశ్వరరావు, పుర్జాన ప్రశాంత్ కుమార్ లు, సదరు పిస్టల్‌ను తమకు అప్పగించాలని థండాసి కార్తిక్ను కోరగా, కార్తిక్ పిస్టల్ ఇవ్వడం కోసం ఆర్ టి ఓ ఆఫీస్ వెనుక భాగంలో ఉన్న జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇంటి వద్దకు వచ్చి పిస్టల్ అందజేస్తుండగా, పోలీసుల చేతికి పట్టుబడ్డారు. సదరు పిస్టల్‌ను ఎందుకు కొనుగోలు చేశారు, ఏ నేరం చేయడానికి ఉద్దేశించారు, ఇందుకు ఆర్థిక సహాయం ఎవరు అందించారు అనే అంశాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది అని జిల్లా ఎస్పీ తెలిపారు. 1)పంచిరెడ్డి కైలాష్, (25) బొంతలకొదూరు గ్రామం, ఎచ్చెర్ల మండలం. 2)అలబన మణి, వయస్సు (32) గుజరాతిపేట, శ్రీకాకుళం పట్టణం. 3)కలగ ఉమా మహేశ్వరరావు, (30) శ్రీకాకుళం గ్రామీణ మండలం. 4)పుర్జాన ప్రశాంత్ కుమార్, (31) నారాయణవలస గ్రామం, కోటబొమ్మాళి మండలం. 5) థండాసి కార్తిక్, (33) క్షత్రియ కులం, ఎల్‌బిఎస్ కాలనీ, శ్రీకాకుళం పట్టణం.నిందితులపై ఉన్న పాత కేసులు ఉన్నాయి.

నేరాలు జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తు అయితే, నేరాలను అరికట్టే తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా నిందితులను పట్టుకోవడం జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరు అభినందనీయం.. జిల్లా ఎస్పీ కొనియాడారు. ప్రతిభకు ప్రశంసలు... పై కేసులో నిందితులను చాకచక్యంగా అదుపులోకి లతీసుకొని, అక్రమంగా కలిగి ఉన్న పిస్టల్ మరియు మ్యాగజిన్‌ను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు,శ్రీకాకుళం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సి. హెచ్. వివేకానంద సూచనల మేరకు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

పోలియో నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

- వైద్యారోగ్య శాఖ నిరంతరం శ్రమిస్తోంది
- ఎమ్మెల్యే గొండు.శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పోలియో నిర్మూలనే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని, పోలియో రహిత జిల్లాగా శ్రీకాకుళం చూస్తున్నామని, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. స్థానిక వాంబె కోలనీ వద్ద చిన్నారులకు, టీడీపీ నగర అధ్యక్షులు పాండ్రంకి శంకర్, ఇతర అధికారులతో కలసి పోలియో చుక్కలను వేసినంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషితో పోలియోను నిర్మూలించగలిగామని, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 54,07,663 మంది చిన్నారుల కోసం ఇప్పటికే 98,99,300 వ్యాక్సిన్ డోస్‌లను అన్ని జిల్లాలకు పంపిణీ చేశారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లోనే భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికీ, పొరుగు దేశాలలో వైరస్ ప్రభావం ఇంకా ఉండటంతో భారత్ అప్రమత్తంగా ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ నిరంతరం శ్రమిస్తోందని, బూత్‌లలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ సేవలు అందిస్తారని, తల్లిదండ్రులు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్టణం నుండి డా. మీనాక్షి, శ్రీకాకుళం జిల్లా వైద్యాశాఖాధికారి అనిత, మున్సిపల్ అధికారులు, మునిసిపల్ ఆరోగ్యాధికారి, పట్టణ ఇతర వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.